[WWW.APPGV.ORG](http://www.appgv.org)

**appgv.email@gmail.com**



# ప్రార్థన

సమస్తాన్ని తనలో కలిగి ఉండి

సమస్తమూ నిండి ఉన్న

అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ ని

నా యజమానిగా స్వీకరిస్తున్నాను.

సర్వాధారుడైన నా ప్రభువు నిరాధారంగా

నాపై కృపను వర్షిస్తున్నారు అని విశ్వసిస్తున్నాను.

నా సమస్తానికి ప్రభువు అయిన

అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ కి

నా కృతజ్ఞతలు


గిరిధర్ వాణి సత్యవర్ష

ప్రచురణకర్త : ముద్రించువారు

శ్రీ జి. గిరిధర్ సింగ్

గిరిధర్ వాణి సత్యవర్ష
9-62-77, మైన్ స్ట్రీట్,
ఇస్లాంపేట, విజయవాడ -1
ఫోన్ : 0866 - 3294745

ఈ సంచిక ప్రాప్తిస్థానము



Copy Rights Reserved



వెల : రూ. 25/-
పోస్టేజ్ అదనం



శ్రీ జి. గిరిధర్ సింగ్,

గిరిధర్ వాణి సత్యవర్ష 9-62-77,
ఇస్లాంపేట, విజయవాడ -520 001. ✆ : 0866-3294745, 6545745
గిరిధర్‌వాణి ఆనంద నందనం, ఆదేపల్లి, ఫోన్ : 0866 - 3294745

website : www. appgv.org
email : info @ appgv.org    appgv.email @ gmail.com

## ముందుమాట

లోక కళ్యాణాన్ని కోరుకునే "గిరిధర్ వాణి" ఆ పని చేయటానికి "గిరిధర్‌వాణి ఆనందనందనం" ను ఏర్పాటు చేసింది. ఈ ఆనంద నందనం విజయవాడ సమీపంలోని తాడేపల్లి వద్ద కలదు. ఇచ్చట ప్రతి గురు, ఆది వారాలలో గిరిధర్‌వాణి సత్యవర్ష అనే కార్యక్రమం జరపడుతోంది. ఈ సత్యవర్షలో ప్రతి జీవికి, జీవి గురించిన సత్యాలు తెలియచేస్తోంది గిరిధర్‌వాణి. జీవి అసలు ఏ పనిమీద జన్మకి వచ్చింది?

ఆ పనిని ఎలా విజయవంతంగా పూర్తి చేసుకోవాలి?

భగవంతుడు అంటే ఏమిటి?

భగవంతుడిని ఎలా ఆస్వాదించాలి?

భగవంతుడితో ఉంటూ సంసారంలో ఎలా మెలగాలి?

సమాజంలో ఎలా ప్రవర్తించాలి? సమాజంతో ఎలా ప్రేమగా ఉండాలి?

లాంటి అనేక భగవత్ విషయాలను, అందరికీ అర్థమయ్యేలా ఏ సాధనా లేకుండానే బోధిస్తోంది గిరిధర్‌వాణి. ఈ సత్యవర్షలో అనేకమంది తడిచి ఆనందిస్తున్నారు. ధన్యులు అవుతున్నారు. గిరిధర్ వాణి వర్షించిన సత్యాలలోని కొన్నింటిని పుస్తకాల రూపంలో పొందుపరచటం జరిగింది. అందరూ వీటిని పదే పదే చదివి, అన్వయించుకుని, ఆనందించాలి అన్న ఉద్దేశంతోనే ఈ సత్యాలను పుస్తకరూపంలో వెలువరించటం జరుగుతోంది. వీటిని అందరూ చదువుతూ ఆనందిస్తూ తరించాలని కోరుకుంటూ.......

**-గిరిధర్ వాణి ఆనందనందనం**



## పుస్తక పరిచయం

గిరిధర్ వాణి, తమ ఆశ్రితులకు "స్వధర్మము" అనే ఆయుధాన్ని ధరింప చేసింది. ఆ ఆయుధం ద్వారా "సుఖం" (Comfort) అనే తొలి విజయాన్ని సాధించారు.

స్వధర్మనిష్టా పరులు స్వధర్మానికి పరిశుద్ధతను జోడిస్తే "నిర్విషయ సుఖాన్ని" పొందవచ్చని గిరిధర్ వాణి (Feb 27th 2009) ఇచ్చిన సూచనే ఈ పుస్తకం.

– గిరిధర్ వాణి ఆనందనందనం

# నిర్విషయ సుఖము

- మరో గెలుపు

ఆది దేవుని అనుసరిస్తున్న మనము అందరమూ ధరించిన ఆయుధము "స్వధర్మము" ఈ ఆయుధము ద్వారా భగవంతుని మాత్రమే గమనిస్తూ, గ్రహిస్తూ, అన్వయించుకుంటూ, అనుభూతిలోనికి తెచ్చుకుంటున్నాము. స్వధర్మ నిష్ఠాపరులమైన మనకు లభించిన తొలి విజయము "సుఖము"

భగవంతుని మాత్రమే గమనిస్తూ, ఆ గమనింపులో పరిశుద్ధతను నిలుపుకుంటే భగవత్ ఆస్వాదనకు భంగం కలుగుట లేదు అన్నది మనందరి ప్రస్తుతానుభవము. మనకు మన స్వధర్మాచరణలో పరిశుద్ధతను ఎలా నిలుపుకోవాలో తెలియబడింది. పరిశుద్ధతను ఎలా పొందాలో అన్న విషయావగాహన కలిగింది. ఈ స్వధర్మము - పరిశుద్ధతల మేలు కలయిక మనకు మరింత భగవత్ ఆస్వాదనను కలిగిస్తూ మరింత సుఖాన్ని ఇస్తూ మరో విజయాన్ని చేకూర్చింది. **ఆ మరో విజయమే "నిర్విషయ సుఖము"** (Unconditional Comfort). ఈ విజయం ఎలా లభించిందో, ఎలా నిలుస్తుందో, ప్రాముఖ్యత ఏమిటో తెలుసుకుందాం. ఈ విజయపు ప్రాముఖ్యతను అవగాహన చేసుకోవాలంటే మనము భగవత్ ఆస్వాదనను మూడు దశలలో అవలోకించాలి. ఆ మూడు దశలు ఏమిటంటే :

1. స్వధర్మాచరణ జరగక మునుపు జీవి భగవంతుడిని ఆస్వాదించిన తీరు ఎలా వుంది?



2. స్వధర్మాచరణ జరుగుతున్నప్పుడు జీవి భగవంతుడిని ఆస్వాదించిన తీరు ఎలా వుంది?
3. స్వధర్మాచరణకు పరిశుద్ధత జోడి అయినప్పుడు జీవి భగవంతుడిని ఆస్వాదించిన తీరు ఎలా వుంది?

పైన పేర్కొన్న మూడు దశలను ఒకసారి వివరంగా పరిశీలిస్తే నిర్విషయ సుఖము ఎలా ప్రాప్తించబడుతుందో తెలుస్తుంది.

1. **స్వధర్మాచరణకు పూర్వము :** శరీరం పులకిస్తూ వుండేది, ఇంద్రియాలు జీవిని మభ్యపెడుతూ వుండేవి; మనసు బయటకు ప్రయాణిస్తూ సృష్టిలో వెదజల్లబడిన బాబాను వెంబడించేది; బుద్ధి తన శక్తి మేరకు బాబాని గ్రహిస్తూ భగవంతుడంటే ఇదే అనే సొంత అభిప్రాయాలకు వస్తూ వుండేది; చిత్తం పూర్వాభిప్రాయాలను, శాస్త్ర సమ్మతమైన విషయాలనకూ తిప్పుతూ వుండేది; హృదయం బాబాను పొందటానికి చేసే క్రియతో (భక్తి, ప్రేమ, యోగం, తపస్సు లాంటివి) నిండి వుండేది; ఎరుక, స్పృహలకు దిశానిర్దేశం లేక వేటినో చూసేవి ఆ విషయావగాహన జీవికి అందేది కాదు. అంటే స్వధర్మాచరణకు పూర్వం జీవి యొక్క సరంజామా మొత్తం భగవంతుడివే అనుకుంటూ రకరకాల విషయాలను ఆస్వాదించేది. అంటే రక రకాల ఆస్వాదనను వ్యక్తపరిచేది. అంటే రక రకాలైన ఆస్వాదనలకు సాక్ష్యం చెప్పేది. ఆ ఆస్వాదనలో కరిగి కలిసిపోయేది. ఆస్వాదతనతో ఏక మయ్యేది. జీవి అంటూ విడిగా లేకుండా పోయేది. సుఖపడేది కాదు. జీవి లోపల ఆరాటం వెలితి అలానే వుండేవి.

**2. స్వధర్మాచరణ జరుగుతున్నప్పుడు : -**

స్వధర్మాచరణ చేస్తున్న జీవి భగవంతుడిని మాత్రమే ఆస్వాదిస్తున్నది.

జీవి యొక్క సమస్త సైన్యము (ఇంద్రియాలు మనసు, బుద్ధి, చిత్తం, అహం, ఎరుక, స్పృహ, హృదయము) అంతా కూడా జీవి యొక్క దివ్యత్వపు మూల సత్తానే గమనిస్తూ వుంటోంది. ఆ దివ్యత్వాన్నే పని చేయనిస్తోంది. ఆ పనినే గమనిస్తోంది (let' it' to work ) దివ్యత్వపు సత్తాను అనుభవిస్తూ ఆ ఆస్వాదనలో కరిగి పోవట్లేదు, తిరిగి దివ్యత్వపు సత్తాను గమనిస్తూనే వుంటోంది. అంటే ఆస్వాదిస్తూ కూడా తను విడిగానే వుంటోంది, ఆ ఆస్వాదనను వ్యక్తపరుస్తోంది. అంటే ఆ ఆస్వాదనకు సాక్ష్యం చెప్తోంది. జీవి తన దివ్యత్వానికి, దివ్యత్వపుకు సత్తాకు, దివ్యత్వపు ఆస్వాదనకు **"సాక్షి"** గా వుంటోంది. జీవి సమస్త సైన్యమూ కూడా ఒకే రకమైన గమనింపుతో వుంటూ, ఒకే రకమైన ఆస్వాదనము చేస్తూ తిరిగి ఒకే రకమైన గమనింపుతో వుంటోంది. భగవంతుడిని గూర్చి ఏమని గ్రహింపుకు వస్తోందో ఆ గ్రహింపు సైన్యానికి మొత్తం ఒకే లాగా వుంటూ ఆ విషయమే adopt అవుతోంది జీవికి. ఇలా జీవి యొక్క సమస్త సైన్యమూ సమిష్టిగా (కలిసికట్టుగా) భగవంతుని ఒకే రీతిలో గమనించి, గ్రహిస్తున్నాయి.

సమస్తమూ ఒకే అనుభూతికి సాక్ష్యం చెప్తున్నాయి. అదే అనుభూతిలో కలవక సాక్షిగా వుంటున్నాయి. జీవి యొక్క సమస్తమూ సాక్ష్యం చెప్తున్నాయి కాబట్టి ఆ జీవిని **"సమస్త సాక్షి"** అని సమస్తమూ ఒకే సాక్ష్యాన్ని చెప్తున్నాయి కాబట్టి **"సమిష్టి సాక్షి"** అని అంటున్నాం.



జీవి యొక్క సమస్తమూ, సమిష్టిగా ఏ Confusion (సందేహం) లేకుండా ఏ ఆటంకం లేకుండా ఒకే రీతిలో దివ్యత్వాన్ని ఆస్వాదిస్తోంది. తద్వారా సుఖిస్తోంది ముందు దశలో వున్న అశాంతి పోయి శాంతి, సుఖము పొందింది. ఈ సుఖాన్నే జీవి యొక్క తొలి గెలుపుగా గిరిధర్ వాణి విశ్లేషించింది. **జీవికి Confusion పోయి Comfort వచ్చింది.**

**3. స్వధర్మాచరణకు పరిశుద్ధత జోడీ అయినప్పుడు : -**

భగవంతుడిని మాత్రమే గమనిస్తూ, తన దివత్వము ఇతరులకు చేసే మేలును గమనిస్తూ వుండక, తన దివ్యత్వము తనను రక్షిస్తూ, ప్రేమిస్తూ, ఉద్ధరిస్తూ వున్న తీరును మాత్రమే గమనిస్తూ వుంటే స్వధర్మానికి పరిశుద్ధత జోడీ అయినట్లు అర్థం. ఈ దశలో జీవి అన్ని ఉచ్ఛ దశలలోనూ వుంటూ తిరిగి తను తనుగానే వుంటుంది. అంటే ఆ స్థితిగతుల అవగాహనాజ్ఞానం లేకపోయినా కూడా వాటిలో నిలదొక్కు కోవటం, handle (సంభాళించటం) చేయటం, వాటి ప్రభావం పడకుండా తను పరిశుద్ధంగా వుండగల్గటం వచ్చేస్తోంది. ఎందుకంటే సమస్తమూ సమిష్టిగా ఒకే దాన్ని గమనిస్తోంది. ఆ గమనింపులో వున్న పరిశుద్ధత వల్ల గమనిస్తున్న విషయంలో పడి కొట్టుకు పోవట్లేదు. సమస్తమూ సమిష్టిగా భద్రంగా వున్నాయి. వుండి ఏమి చేస్తున్నాయి అంటే పరిశుద్ధంగా భగవంతుని ఆస్వాదన చేస్తున్నాయి. ఆ ఆస్వాదనలో కరగక పరిశుద్ధంగా వుంటూ సమస్తమూ, సమిష్టిగా ఇస్తున్న సాక్ష్యానికి తిరిగి సాక్షిగా వుంటోంది జీవి. సాక్షికి సాక్షి అన్నమాట.

సాక్ష్యం చెప్పేవాడి సాక్ష్యానికి తిరిగి సాక్షిగా వుండేది అధికారే కదా. తన సమస్తమూ సమిష్టిగా అనుభవిస్తూ సాక్ష్యం చెప్తున్న అనుభూతికి సాక్షిగా వున్న జీవి అధికారి అన్నమాట. ఈ అధికారికి లోబడి అంతా సత్య ప్రకారం జరుగుతుంది. (సాక్ష్యానికి సాక్ష్యం అంటానికి ఒక ఉదాహరణ - ఏదైనా తిన్నప్పుడు రుచి తెలుసుకునేది నాలుక. ఆ నాలుక పదార్థం తియ్యగా వుందనో కారంగా వుందనో సాక్ష్యం చెపితే ఆ సాక్ష్యానికి సాక్ష్యం జీవే కదా. ఆ జీవి పదార్థం తియ్యగా వుంది అని తెలుసుకుంటుంది. ఆ తీపిలో పడక సాక్షిగా వుంటుంది. ఇలా జీవి సమస్తమూ ఇచ్చే సాక్ష్యానికి తిరిగి జీవే సాక్షిగా వుంటుంది. తెలియబడుతున్న విషయంలో కలిస్తే సాక్షిగా లేనట్టే. ఈ స్థితి మాటలకి కూడా అందని విధంలో వుంటుంది. కాబట్టి ఓ మేరకు సూచించగల్గుతాము కాని పూర్తిగా అనుభవిస్తున్నప్పుడే తెలియబడుతుంది. ఎందుకంటే జీవి పూర్తిగా సాక్షిగా మారేసరికి వివరణ ఇచ్చే ఆసక్తిని కూడా కోల్పోతుంది.) ఇలా ఈ సత్యాధికారికి లోబడి అంతా సహజంగా సత్య ప్రకారం నడుస్తుంది. అంటే జీవి గమనించాల్సిన విషయము ఏదైతే వుందో ఆ విషయమే దానంతట అది ముందుకు వస్తుంది. అంటే గమనింపు అనే కనీసపు చర్య కూడా జీవి ఈ దశలో చెయ్యక్కర్లేదు. గమనింపు కూడా దానంతట అదే జరుగుతుంది.

అంటే జీవి ఈ దశలో సాక్షికి కూడా అతీతంగా వుంటుంది. ఎందుకంటే ఏ ప్రక్రియా లేకుండా జరుగుతోంది అంతా సత్య ప్రకారమే జరుగుతుంది



కాబట్టి జీవి సాక్షి అనే స్థితిని కూడా వదిలేవయవచ్చు. సాక్ష్యాతీతం కావచ్చు. ఈ జీవే **"సాక్ష్యాతీత పరబ్రహ్మ"** ఈ స్థితిలో క్రియ లేని ఆనందం, ఆస్వాదన కలుగుతుంది. క్రియ లేకుండా ఆనందించగల్గే సత్తా జీవికి వస్తుంది. అంతే కదా! **సత్తా వుంటే క్రియతో ఏమిటి సంబంధం?** అంటే ఇక్కడ సుఖించటానికి "గమనింపు" అన్న కనీస విషయము కూడా అక్కర్లేదు. ఏ విషయాన్ని ఆధారం చేసుకుని జీవి సుఖించక్లేదు. ఈ సుఖాన్నే **"నిర్విషయ సుఖము"** అన్నారు.

**సుఖించటానికి ఏ విషయమూ అక్కర్లేనప్పుడు ఏ ఆధారమూ అవసరం లేనప్పుడు, ఏ ప్రోత్సాహము అక్కర్లేనప్పుడు ఆ సుఖాన్ని నిర్విషయ సుఖము అనవచ్చు.**

స్వధర్మమనే ఆయుధాన్ని ధరిస్తూ ఎడతెగక భగవంతుని ఆస్వాదిస్తూ **పరిశుద్ధ నరుడిగా** వుండవచ్చు.

ఆ ఆస్వాదనని నిరంతరంజరగనిస్తూ దానికి **"సాక్షి"**గా వుంటూ వుండవచ్చు.

సమస్తానికి ఏక తాటిలో నిలిచి ఆనందిస్తూ **"సమస్త సాక్షి"** గా, **"సమిష్టి సాక్షి"** గా వుండవచ్చు.

అన్నిటికీ అతీతంగా సాక్షికి సాక్షిగా అంటే అధికారిగా అంటే **"సాక్ష్యాతీత పరబ్రహ్మ"** గా వుండవచ్చు.

తొలుత స్వధర్మమనే ఆయుధాన్ని ధరించి క్రియను చేస్తూ సుఖించినా ఆ పనిని పరిశుద్ధంగా చేస్తూపోతే ఏ క్రియతో సంబంధం లేకుండా నిర్విషయ సుఖాన్ని అనుభవిస్తూ సాక్ష్యాతీతంగా వుండవచ్చు.

గిరిధర్ వాణి ఆనంద నందనంలో ఆశ్రితులకు పైన పేర్కొన్న అన్ని Sections అనుభవంలోకి వస్తాయి. జీవి నిలుపుకున్న పరిశుద్ధతకు అనుగుణంగా ఒక్కో Section జరగబడుతుంది. ఏ Section లో అయినా భగవత్ ఆస్వాదన ఖచ్చితంగా జరగబడుతుంది.

ఆయుధాన్ని ధరింప చేసి క్రియను సూచించిన గిరిధర్‌వాణీనే, ఆ పనిని సమర్థవంతంగా నిర్వర్తించిన జీవికి క్రియ లేకుండా నిర్విషయంగా ఆనందించే సత్తానీ ఇప్పిస్తోంది. జీవి సాక్ష్యాతీతంగా కేవలం ఉనికిగా వుంటే గమనింపు అన్న కనీసపు చర్య కూడా దానంతట అదే జరుగుతోంది కదా అంటే ఇక్కడ జీవి సుఖించటానికి ఏ విషయాధారమూలేదు. మరి ఆ సుఖము నిర్విషయ సుఖమే కదా! పరిశుద్ధ స్వధర్మ నిష్ఠాపరులకు లభించిన మరో గెలుపే కదా!

పరిశుద్ధ నరుడా జై !

సాక్షి జై !

సమస్త సాక్షి జై !

సమిష్టి సాక్షి జై !

సాక్ష్యాతీత పరబ్రహ్మా జై !

నిర్విషయ సుఖ ప్రదాతా జై !

అధికారీ జై !

అఖండ పరిపూర్ణ పరబ్రహ్మా గిరిధర్ వాణీ జై !





# అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీని ఒప్పుదల పొంది, యజమానిగా స్వీకరించిన ప్రతి జీవికి, అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ చేసిన దిశా నిర్దేశము

1. జీవి, తన దివ్యత్వాన్ని(శక్తి-యుక్తులను)అపరిమితంగా పెరగనిస్తూ, ఆ దివ్యత్వంతో జతకూడి ఆనందించటమే తన **లక్ష్యంగా** వుండాలి.
2. ఈ లక్ష్యాన్ని పొందటానికి, జీవి తనదైన అభిప్రాయము - ఆలోచనలతో పని చేస్తూ శ్రమ నొందక, తన దివ్యత్వాన్ని పని చేయనీయాలి. ఆ పనిని జీవి మౌనంగా గమనిస్తూ దివ్యత్వాన్ని ఆస్వాదించాలి. Let "it" to Work అనబడే ఈ Concept జీవిని లక్ష్యానికి చేర్చే **మార్గము.**
3. అందరిలోనూ భగవంతుడు వున్నా జీవి తను యజమానిగా స్వీకరించిన అఖండ పరిపూర్ణ పరబ్రహ్మనే గమనిస్తూ గ్రహిస్తూ స్వీకరిస్తూ అన్వయించుకోవాలి. (Observe ☛ Absorb ☛ Adopt ☛ Apply)టిదినే తన ధర్మంగా గుర్తెరిగి ఈ స్వధర్మం అనే **ఆయుధంను** జీవి సదా ధరించాలి.
4. జీవి తన ఇష్టానుసారం **సేవ** చేయక, తనలో వున్న దివ్యత్వాన్నే సేవచేయనివ్వాలి. అప్పుడు ఆ దివ్యత్వం యజమాని నిర్దేశించిన రీతిలోనే సేవచేస్తూ, యజమాని చేతిలో పనిముట్టు లాగా జీవిని వుంచి ధన్యతను చేకూరుస్తుంది.
5. యజమానే తనను ప్రేమిస్తున్నారని జీవి విశ్వసించి, ఆ **ప్రేమ** తనతో నిరంతరం సహచరిగావుంటున్న విషయాన్ని గమనించాలి.ఆ ప్రేమలోనిరంతరం తరించాలంటే **"పరిశుద్ధత"** ను తప్పక కలిగి వుండాలని జీవి గుర్తుంచుకోవాలి.
6. యజమాని తనకు చేస్తున్న మేలును గమనించి, ఆ మేలును సదా సంతోషంగా స్వీకరించి లబ్ధి పొందటమే జీవి యొక్క **సత్యము**

ఇలా యజమాని నిర్దేశించిన రీతిలో నిజ జీవితాన్ని జీవించే వారికి ఏ నిందా రాదు. ఒకవేళ నింద వచ్చినా సత్యమే వచ్చి, జీవి సత్యానికి సాక్ష్యమిస్తుంది. ఇదే అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ ఇచ్చే **అభయం.**